## క్రికెట్ టోర్నమెంట్ విజేతలను సన్మానించిన శ్రీరంగాపూర్ మండల విద్యాధికారి హనుమంతు



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 25**

టీం సభ్యుల గౌరవార్థం విందు ఏర్పాటు చేసిన డీ సీ సీ కార్యదర్శి. వనపర్తి జిల్లా స్థాయి టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేత ఉమ్మడి పెబ్బేరు రైడర్స్ టీం సభ్యులను శ్రీరగాపూర్ మండల విద్యాధికారి శ్రీ టి. హనుమంతు శాలువాలతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి శ్రీరాంగాపూర్ సర్పంచ్ శ్రీ ముంత మద్దిలేటి, డీసీసీ కార్యదర్శి శ్రీ శ్రీహరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ రామచంద్రయ్య, శ్రీ విష్ణు, శ్రీ గోవింద్, శ్రీ రామరాజు, టీం సభ్యులు హాజరయ్యారు. అందరి సమక్షంలో కేక్ కట్ చేసి సంతోషం పంచుకున్నారు. అనంతరం గౌరవ అతిథులను టీం సభ్యులు సన్మానించారు. టీం సభ్యుల గౌరవార్థం విందు ఏర్పాటుచేసిన డిసిసి కార్యదర్శి శ్రీ శ్రీ హరి రాజు. కార్యక్రమ అనంతరం వనపర్తి డీ సీ సీ కార్యదర్శి టీం సభ్యులకు గౌరవార్థం గౌరవార్థం తన స్వగృహంలో విందు ఏర్పాటు చేశారు. టోర్నమెంట్ సన్నద్ధత, మ్యాచుల గురించి వాకబు చేశారు. మొట్టమొదటి టోర్నమెంట్లో ఛాంపియన్లుగా నిలవడం ద్వారా ఉమ్మడి మండల పేరు ప్రఖ్యాతలు నిలిపారని కొనియాడారు. భవిష్యత్తులోనూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడంతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.

## టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఎస్ పురుషోత్తం యాదవ్



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 25**

శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎస్ పురుషోత్తం యాదవ్ వనపర్తి జిల్లా టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా స్టేట్ జనరల్ సెక్రటరీ వినయ్. చేతుల మీదిగా గాంధీ భవన్ లో ఐడి కార్డ్ తీసుకోవడం జరిగింది.వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నన్ను నియమించినందుకు.జిల్లెల చిన్నారెడ్డి,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, తూడి మేఘారెడ్డి.వనపర్తి శాసనసభ్యులు, కే శివసేనరెడ్డి.వనపర్తి డీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ , అధ్యక్షులు డా. ఆదిత్య రెడ్డి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు యం.రాజేంద్ర ప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదములు తెలియ చేస్తున్న.రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లడంలో నా వంతు కృషి చేస్తాను అని చెప్పడం జరిగింది.

## ఆర్యభట్ట స్కూల్ యాజమాన్యంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**తన కుమారుని అత్యాయత్నానికి కారకులైన**

**వారిని కఠినంగా శిక్షించాలి**

**ఈ సంఘటనపై ప్రత్యేక దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీకి విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు**



**తొలి సమయం తొర్రూర్ మార్చి 25**

తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆర్యభట్ట ప్రైవేట్ పాఠశాల యందు, పెద్దవంగర మండలానికి చెందిన ధారావత్ హర్షవర్ధన్, ను పై పాఠశాల యాజమాన్యం అత్యాయత్నానికి ప్రయత్నించిందని, బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధిత తండ్రి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ ఫిర్యాదులో ఆర్యభట్ట స్కూల్లో తన కుమారుడి పైన జరిగిన అత్యాయత్నం ప్రయత్నం పై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టి, పాఠశాల కరస్పాండెంట్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి, పాఠశాలను మూసివేయాలని, విద్యార్థి తల్లిదండ్రులు, దారావత్ సురేష్, తల్లి అనిత ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## సొంతింటి కల నెరవేర్చుతున్న ఇందిరమ్మ ఇళ్లు: సర్పంచ్ అనంతరావు

**తొలి సమయం కొత్తగూడ 25 మార్చి 2026**



కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. పేదలకు సొంత ఇల్లు కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతోంది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు పెద్దకాసు రాజేశ్వరి ఇంటి స్లాబ్ నిర్మాణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోలేం అనంతరావు ప్రత్యేకంగా పాల్గొన్నారు. కేవలం అతిథిలా హాజరై వెళ్లకుండా, స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వ నిధులు సకాలంలో జమ అయ్యేలా పంచాయతీ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తూ, గ్రామ అభివృద్ధికి నాంది పలుకుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, బూర రమేష్, కారోబార్ అడ్డాగట్ల నరేందర్, ఉప సర్పంచ్ బోనగిరి ఉపేందర్, వార్డు సభ్యులు తోలేం ఎలంద్ర వెంకన్న, శిరబోయిన కళ్యాణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, గ్రామ ముఖ్య సలహాదారులు బీజ్జ నాగయ్య, మేస్త్రీలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీ పోరాట యోధుడు కుంజ రాము 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహిద్దాం



**తుడుం దెబ్బ పిలుపు**

**తొలి సమయం కొత్తగూడ 25 మార్చి 2026**

ఆదివాసీ హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడు, ఆదివాసీ లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ కుంజ రాము 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 27న మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్లపల్లి గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసీల సమగ్ర అభివృద్ధి కోసం స్వయం పాలన అవసరమని నమ్మిన గొప్ప ఉద్యమ నాయకుడు కుంజ రాము అని కొనియాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్లపల్లి గ్రామానికి చెందిన కుంజ కన్నయ్యలచ్చమ్మ దంపతులకు జన్మించిన ఆయన, చిన్న వయసులోనే ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని వివరించారు. సుమారు 35 సంవత్సరాల పాటు అజ్ఞాతంలోనే ప్రజా ఉద్యమాలను నడిపిస్తూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సామాజిక పోరాటాలకు రూపకల్పన చేసి వాటిని సంఘటితం చేసిన నేతగా నిలిచారని తెలిపారు. తుడుం దెబ్బ, మాదిగ దండోరా, డోలు దెబ్బ వంటి ఉద్యమాలను ఐక్యపరిచి ఆదివాసీ సమాజంలో చైతన్యం నింపిన మహానేతగా ఆయన సేవలను గుర్తు చేశారు. 2004 సెప్టెంబర్ 30న ఆదివాసీ లిబరేషన్ టైగర్స్ సంస్థను స్థాపించి, ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు ఆదివాసీ తెగలను ఐక్యం చేసి స్వయం పరిపాలన సాధన కోసం పోరాడారని తెలిపారు. “జల్–జంగిల్–జమీన్ పై హక్కులు ఆదివాసీలవే” అనే నినాదంతో ఉద్యమాన్ని ముందుకు నడిపిన ఆయన, గోండ్ వీరుడు కొమరం భీం వారసుడిగా ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. వరంగల్ ఖమ్మం జిల్లాల సరిహద్దులోని కంబాల్లపల్లిగోరిమిళ్ల అడవుల్లో ఏరమ్మ గుట్ట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో కుంజ రాము వీరమరణం పొందారని తెలిపారు. ఆదివాసీల జీవితం పోరాటాలతో ముడిపడి ఉందని, అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ నెల 27న జరగనున్న వర్ధంతి కార్యక్రమంలో ఉమ్మడి కొత్తగూడ మండలంలోని ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడగంగారం మండలాల అధ్యక్షులు పూనేం సందీప్, పెనక వెంకన్న, ఇర్ప రవి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ వాల్ డేషన్ యాక్ట్ -25ను రద్దు చేయాలి




**జిల్లా తెలంగాణ ప్రభుత్వ**

**విశ్రాంత ఉద్యోగుల సంఘం..**

**తొలి సమయం మహబూబాబాద్ మార్చి25:**

కేంద్ర ప్రభుత్వం 25 -03- 2025న పార్లమెంటులో ఆమోదించిన వ్యాలిడేషన్ ఆక్ట్ కు నిరసనగా జిల్లా తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రికి జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరండం సమర్పించారు.. ఈ సందర్భంగా విరామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ యాక్ట్ పెన్షనర్ల పాలిట గొడ్డలిపెట్టుగా ఉన్నది అన్నారు ఈ యాక్ట్ ద్వారా 1-1- 2026 కంటే ముందు రిటైర్డ్ అయిన పెన్షనర్లకు ఎలాంటి పిఆర్సి, డిఆర్ వర్తించవని అన్నారు, వెంటనే ఈ యాక్టింగ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఈ యాక్ట్ పాస్ అయిన మార్చి 25వ తేదీని బ్లాక్ డే గా పాటిస్తూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అడిషనల్ కలెక్టర్ ద్వారా దేశ ప్రధానికి మెమోరండం పంపించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే ఈశ్వర్ కుమార్ కోశాధికారి వీవీ నాగేందర్ మండల అధ్యక్షులు ఆర్ వెంకట్ రెడ్డి కార్యదర్శి మహేందర్ గౌరవ సలహాదారులు సంకా బద్రి నారాయణ యోగేశ్వరరావు ఎస్ గోవర్ధన్ జి కిషన్ టి రాములు ఎన్ రంగారెడ్డి యాదగిరి వెంకన్న చంద్రయ్య బ్రహ్మచారి మల్లారెడ్డి రమణయ్య మోహనరావు వెంకటయ్య జనార్ధన్ మరియు మండల జిల్లా కార్యవర్గ సభ్యులు సీనియర్ సభ్యులు పాల్గొన్నారు .

## రాష్ట్ర సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరసన దినోత్సవం

**తొలి సమయం, ఇల్లందు;మార్చి, 25**

ఇల్లందు మండలంలో రాష్ట్ర పెన్షనర్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరసన దినోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానిక పెన్షన్ భవన్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ వల్ల పెన్షనర్లకు నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యాక్ట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అన్ని పెన్షన్ దారులకు ఉచిత ఆరోగ్య కార్డులు అందజేయాలని, బకాయి పడిన డీఏలను తక్షణమే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదికను తీసుకువచ్చి వెంటనే అమలు చేయాలని కోరారు.మండల అధ్యక్షులు డి. స్వామిదాస్ మాట్లాడుతూ, ఈ యాక్ట్ అమలు వల్ల పెన్షనర్లపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించారు. అనంతరం తహసీల్దార్ ద్వారా ప్రధాన మంత్రి కి వినతిపత్రాన్ని పంపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.ఎం. చారి, ఆర్థిక కార్యదర్శి సి . హెచ్ రమేష్, కార్యదర్శులు రాంబాబు, ముత్తయ్య, రామ్మూర్తి, లక్ష్మయ్య, కృష్ణప్రసాద్, రాజయ్య, భావనారాయణ, విజయకుమార్, సుధాకర్, రాజమణి, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా నూతన దేవాలయ ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవములు





**తొలి సమయం పెబ్బేరు మార్చ్ 25**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మొట్టమొదటి ఆలయమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిదేవాలయం పునర్ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పాత ఆలయ పై నూతనంగాగర్భఆలయాలను నిర్మించి కాశీ విశ్వేశ్వర లింగం, శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాములు, మహాకాళికా దేవి, శ్రీ గాయత్రిసమేత విశ్వకర్మ, నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి విశ్వబ్రాహ్మణులకే గాక ఈ విశ్వానికేదేవుడనితెలియజేశారు. అంతటి మహిమాన్విత మూర్తితో పాటు శ్రీ గాయత్రి సమేత విశ్వకర్మ, కాశీ విశ్వేశ్వరలింగం,మహంకాళిదేవి అమ్మవారిని నూతనంగా నిర్మించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రతిష్ఠించడం పెబ్బేరు పట్టణానికిఎంతోశుభపరిణామం తెలిపారు. దేవతా ప్రతిష్ఠల అనంతరం, పూర్ణాహుతి, మహానివేధన, శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవము కూడాఘనంగానిర్వహించారు. మహామంగళ హారతి, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6 వార్డులో కంప చెట్లను తొలగించిన కుమ్మరి రాజలక్ష్మి సురేష్





**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 25**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని 6వ వార్డు లో కంప చెట్లు తొలగించాలని కాలనీవాసులు వార్డ్ మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మి, సురేష్. దృష్టికి తీసుకు పోగా వారు సర్పంచ్ మద్దిలేటి దృష్టికి తీసుకుపోగా వారు జెసిబి తో కంప చెట్లు తీయించడం జరిగింది కాలనీవాసులు సర్పంచ్. వార్డు మెంబర్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## హీటెక్కిస్తున్న 'హిట్ ఫీవర్స్' టైఫాయిడ్ కేసులు పెరుగుదల

**డీసీహెచ్ఓ రవిబాబు హెచ్చరిక**



**తొలి సమయం, ఇల్లందు;మార్చి, 25**

ఇల్లెందులో వేసవి ప్రారంభంతో పాటు హీట్ ఫీవర్స్, టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీసీహెచ్ఓ రవిబాబు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు.ప్రజలు తప్పనిసరిగా హ్యాండ్ వాష్, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, శుభ్రమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. అవసరం లేకుండా ఎండలో తిరగవద్దని హెచ్చరించారు.ఇన్సులిన్, పాన్ టాప్ ఇంజక్షన్ల కొరతను త్వరలోనే తీర్చుతామని ఆయన తెలిపారు.

## వెంకటాపూర్ గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 25**

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం వేద మంత్రాలతో కళ్యాణం గ్రామం సర్పంచ్ సమక్షంలో జరుపబడినది ఈ కళ్యాణానికి గ్రామ ప్రజలు యువకులు మహిళలు భక్తాదులు పాల్గొని సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ దేవాలయం నందు సప్తమి రోజు ఆనవాయితీగా కళ్యాణం జరుపబడినది అదేవిధంగా గ్రామంలో కోదండరామస్వామి దేవాలయంలో సీతారామ కళ్యాణం సప్తమి రోజు జరపడం జరిగింది. సాయంత్రం రథోత్సవ కార్యక్రమం రథోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీకా వ్యాక్సిన్ కేంద్ర తనిఖీ

**తొలి సమయం పెబ్బేరు మార్చి 25**

పీహెచ్ ఈ రోజు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రము లో వ్యాధినిరోధకాల టీకా కేంద్రంమును సందర్శించిన శ్రీమతి.గీత దేవి జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గారు మరియు శ్రీమతి యశోదాజిల్లాహెల్త్ఎడ్యుకేటర్ ఆఫీసర్ గారు, వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సర పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలి మరియు వారికి ఇచ్చిన టీకా గురించి చెప్పి మళ్ళీ ఎప్పుడూ రావాలో చెప్పాలని అక్కడ ఉన్న సిబ్బందికి చెప్పినారు, అలాగే యువిన్ మరియు ఎం సి హెచ్ కిట్టు లో కూడా అప్డేట్ చేయాలి.ఎన్ సి డి కూడా తొందరగా అప్డేట్ చేయాలి, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎండలు అధికంగా ఉండడం వల్ల ప్రజలు ఎండా బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఆశా కార్యకర్త ప్రజలకు అవగాహన పరచాలని చెప్పినారు. ఇట్టి కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ లీలమ్మ, హెల్త్ సూపర్వైజర్ పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఏ ఏన్ ఎం శారద మరియు ఆశ కార్యకర్త లు పాల్గొన్నారు.

